# కారుకు ఓటేస్తే అభివృద్ధి..



# కాంగ్రెస్‌కు వేస్తే కాటే




మణికొండ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, సభలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పక్కన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

**అభివృద్ధికి పట్టం కట్టి.. ఆశీర్వదించండి**

- కాంగ్రెస్‌దీ సుతిలేని సంసారం.. గతిలేకుండా చేస్తారు
- రాహుల్‌కు దమ్ముంటే బెంగళూరు యువతకు సమాధానం చెప్ప
- బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదు..
- ఆ పార్టీలు హైదరాబాద్‌లో ఒక్క సీటు గెలవవు
- కేసీఆర్ అంటే నమ్మకం.. విశ్వాసం
- రాజేంద్రనగర్‌ను తెలంగాణకు మోడల్‌గా తీర్చిదిద్దాం..
- బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించండి.. వంద పడకల ఆసుపత్రి మంజూరు చేస్తాం
- మణికొండ ప్రజా ఆశీర్వాద సభలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

మణికొండ, నవంబర్ 26: రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కి మద్దతుగా ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరై రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మణికొండ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మణికొండ మారిందా? లేదా? అన్నారు. గతంలో మంచినీళ్లకు ఇబ్బంది పడేవారు. అపార్టుమెంట్లలో ఉండే వాళ్లు నీళ్ల ట్యాంకర్లకు డబ్బులు ఇచ్చి తెచ్చుకునేటోళ్లు అని అన్నారు. కానీ రాష్ట్రం వచ్చాక నల్లా బిల్లు మాఫీ చేసి ఉచితంగా నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న మహారాష్ట్రలో నాలుగు రోజులకు ఒకసారి నల్లా వస్తుందన్నారు. మన దగ్గర కాంగ్రెస్ ఉన్నప్పుడు ప్రజాప్రతినిధుల ముందు ఖాళీ నీళ్ల బిందెలు పట్టుకొని వచ్చి నిలదీసేవారన్నారు. జలమండలి దగ్గర ధర్నాలు చేసేటోళ్లని గుర్తు చేశారు. కానీ కేసీఆర్ వచ్చిన తరువాత అసెంబ్లీలో విపక్ష నేతలు కూడా ఏ ఒక్క రోజు నీళ్ల సమస్య గురించి మాట్లాడలేదన్నారు. మారుమూల తండాలు, గూడెలలో గతంలో కిలోమీటర్ల నుంచి నీళ్లు తెచ్చుకునేవారు. హైదరాబాద్‌లో కరెంట్ కష్టాలు ఉండేవి, ఏ దుకాణంలో చూసిన జనరేటర్లు ఉండేవి, పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఉండేవి కానీ కేసీఆర్ అందరికి 24 గంటల కరెంటు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, బెంగళూరులో కరెంటు కోతలు పెరిగాయన్నారు. కాంగ్రెస్ వస్తే కరువు, కర్ఫ్యూ రెండు వస్తాయన్నారు. మూడు సార్లు గెలిచిన ప్రకాశ్‌గౌడ్ సాదాసీదాగా ఉంటాడన్నారు. మొత్తం హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవదన్నారు. రాహుల్‌గాంధీకి దమ్ముంటే బెంగళూరులో నిరుద్యోగులతో మీటింగ్ పెట్టగలడా అని ఆయన ప్రశ్నించారు. వంద రోజుల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు అని మోసం చేసి ఇక్కడ ఏం చేద్దామని వచ్చారన్నారు. కాంగ్రెస్‌ని నమ్మి మోసపోవద్దని, రిస్క్ వద్దు కారుకు గుద్దు అన్నారు. ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపిస్తే 3 నెలల్లో మణికొండకు 100 పడకల ఆసుపత్రి మంజూరు చేస్తామన్నారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, హైదరాబాద్ చుట్టూ నాలుగు పెద్ద ఆసుపత్రులు కడుతున్నామన్నారు. పదేళ్ల కాంగ్రెస్ మైనార్టీల కోసం మూడు వేల కోట్లు ఖర్చు చేస్తే.. కేసీఆర్ ప్రభుత్వం 12 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఆటోల పిట్‌నెస్ చార్జీలు రద్దు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. ప్రతి పక్షాలకు ఢిల్లీలో అధిష్టానం ఉంది, టికెట్లు, నోట్లు అక్కడి నుంచి వస్తాయి, ప్రచారానికి నేతలు కూడా అక్కడి నుంచే వస్తారు కానీ కేసీఆర్ లోకల్ అని అన్నారు.




### అభివృద్ధికి కేరాఫ్ రాజేంద్రనగర్: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

అభివృద్ధికి కేరాఫ్‌గా రాజేంద్రనగర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే నిలిచిందని స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ అన్నారు. ఆనాడు చెంతనే రెండు జంట జలాశయాలున్నా... తాగునీటికి నోచుకోని పరిస్థితి నెలకొన్నది. కానీ గడిచిన పదేండ్ల కాలంలో శాశ్వత తాగునీటి సమస్యలను పరిష్కరించుకున్నాం. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త తలారి మల్లేశ్, ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖయాదగిరి, శంషాబాద్ జడ్పీటీసీ తన్వీరాజు, వైస్ చైర్మన్ వెంకటేశ్, బండ్లగూడ మున్సిపల్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్‌గౌడ్, సీతారాం, కీర్తిలతాగౌడ్, కార్పొరేటర్, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశా..మరోసారి ఆశీర్వదించండి

*బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి*



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హయత్‌నగర్, నవంబర్ 26 : ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా, కారు గుర్తుకు ఓటువేసి మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. ఆదివారం హయత్‌నగర్ డివిజన్‌లోని హుడాసాయినగర్ కాలనీ నుంచి భాగ్యలత వరకు దాదాపు 20 కాలనీల్లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఇంటింటికీ పాదయాత్రతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మంగళ హారతులు, డప్పు చప్పుళ్లతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గుజ్జ జగన్మోహన్‌రెడ్డి, ఏర్పుల దేవ ప్రసన్నకుమార్, గుత్తా లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు, ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



విజయనగర్ కాలనీలో కార్పెంటర్ వర్క్ చేస్తూ ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్

## బీఆర్ఎస్ గూటికి సరోజిని

*వందమంది మహిళలతో కలిసి మంత్రి హరీశ్‌రావు సమక్షంలో చేరిక*



మణికొండ, నవంబర్ 26 : తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల సంక్షేమం ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్న విశ్వాసంతో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు పలికేందుకు పార్టీలోకి వచ్చిన సరోజినికి పార్టీలో సముచితమైన స్థానాన్ని కల్పించి గౌరవిస్తామని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం మణికొండలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆమె స్థానిక మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, సమన్వయకర్త టి.మల్లేశ్, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీశ్రీల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో మంత్రి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా సరోజినికి మంత్రి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మాగంటికి అండగా ఉంటాం..



ఎర్రగడ్డ, నవంబర్ 26: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని దళిత, బహుజన సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. బోరబండలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను ఆయా సంఘాలకు చెందిన వందలాది మంది కలిశారు. వారు మాట్లాడుతూ.. వారంటీ లేని గ్యారంటీలను ఎరగా చూపి ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌కు సరైన విధంగా బుద్ధి చెప్పటానికి సమయం ఆసన్నమైందన్నారు. అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాల ప్రతినిధులు ఏడీ మధు, బాబూరావు, కృష్ణమోహన్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే సేవాలాల్ సేన మద్దతు

సేవాలాల్‌సేన విడుదల చేసిన డిక్లరేషన్ పత్రాన్ని ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అందజేస్తున్న సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్. ఈ సందర్భంగా సేవాలాల్ సేన మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందన్నారు.

*- రవీంద్రభారతి, నవంబర్ 26*

